# పెళ్లయిందా?

**శ్రీ ఇసుకపల్లి దక్షిణామూర్తి**

"నమస్కారమండీ"

"మీరెవరో నాకు తెలియదు.."

"మీరెవరో నాకుతెలుసు...."

"అందువలన నాకేంప్రయోగం...."

"మీతో పనివుండి వచ్చాను.."

"పని లేందే నాదగ్గరకు ఎవ్వరూరారు...."

"ఈ కుర్చీలో కూర్చో మంటారా...."

"అది యిక్కడికి వచ్చే వాళ్లకోసం వేసిందే...."

"చాలా సంతోషం..."

"మీరెవరో చెప్పారుగారు..."

"నా పేరు కేముంది గాని... మీనాన్న గారి పేరు కాంతయ్య గారు కాదూ...."

"కాదని ఎవరన్నారు..."

"మీ పేరు గూడా చంద్రం అయితే నేను వచ్చింది మీ కోసమేనని ఖాయం చేసుకుంటాను ..."

"గొడవ చెయ్యకుండా మీ రొచ్చిన పనేమిటో సెల విప్పిస్తే ఎంతో ముదావహం.."

"ఆ.. హా! హా!, ఎంత మర్యాద... వంశం మర్యాదలు ఎక్కడికి పోతాయి...."

"మీ మర్యాద నుంచి నేను తెలుసుకో వలసిం దేమీ లేదు ..."

"నా పేరు చెప్ప మన్నారు గానూ.. రామయ్య అని అంటారు.."

"మీకు సరిగ్గా తెలియదా..."

"నాకు సంతానం చాలా వృద్ధి..."

"చాలా అదృష్టం...కంపెనీకి దరఖాస్తు పెట్టుకోండి.. మీ జీతం పెంచుతారు ."

"నాజీతం పెంపుదల గురించికాదు..."

"ఆ సంగతి తెలిసే మీ రెందు కోసం దయచేశారో తెలియ జేయమని ముందుగానే అడిగాను.."

"నాకో అమ్మాయివుంది..."

"చాలా సంతోషం..."

"మీకు పెళ్లి గాలేదని తెలిసి యిట్లా వచ్చాను"

"ఇప్పుడు పెళ్లి కావాలసింది..మీకా మీ అమ్మాయికా"

"నాకయి పోయి చాలా కాల మయింది.... యిప్పుడు మా అమ్మాయికి కావాలి ..."

"నాకు సంబంధాలు వెదికే అలవాటులేదు. ఇంకెవరన్నా పెళ్లిళ్ల పేరయ్య లాంటి వాళ్లని కలవండి..."

"ఆయనదగ్గరనుంచే వస్తున్నాను....మీకు పెళ్లికాలేదని తెలిసి...."

"నాకు పెళ్లిళ్లు చేసుకోవటానికి గూడాఅలవాటులేదు."

"యిదొక్క పెళ్లి చేసుకుంటే చాలు...."

"మీకయితే సరి పోతుంది... మీ ముందర నలుగురు వచ్చివెళ్లారు. వాళ్లందరినీ ఎలావదిలి పెట్టమంటారు...."

"మా పిల్లను ఒకసారి చూశారంటే వదిలిపెట్టరు...." అట్లా గయితే మరీకష్టం .... పెళ్లి అయిన తర్వాత ఆ అమ్మాయిని చాలామంది చూడటం తటస్థపడుతుంది... "

"ఆ అమ్మాయి చాలా గుణవంతురాలు గూడాను."

"కట్నంమాట చెప్పారు గారు.."

"మేం చాలా బీదవాళ్లం.. పిల్లలుగల వాడిని..."

"మీ పిల్లలెంతమందివున్నారని గాదునేనడిగేది. కట్నం ఎంత యిస్తారని... "

"రెండు మూటలకు తక్కువ లేకుండా యిస్తాను ,"

"నాకు మూడు మూటల ఋణం వుంది.. అదెవరు తీరుస్తారు.."

"దాని విషయం తర్వాత ఆలోచిద్దాం..."

"మీ కెంత మంది మగపిల్లలున్నారు...."

"పెద్దబ్బాయితో కలిసి నలుగుర—"

"ఆయనతో కలవకుండా—"

"అంటే ఆతనికి పెళ్లి అయి పోయిందని నాభావం."

"మీరెందో అబ్బాయికి నాచెల్లెలునిచ్చి చేసుకుంటారా ."

"మా వాడికి పెళ్లి తొందర ఏముందిలెండి ."

"ఎన్నేళ్ల మీఅబ్బాయికి.."

"మొన్నమార్చిలోనే 24వపుట్టింరోజు చేసుకున్నాడు.."

"పాపం యింకా తొందర లేదేం.. ఆయన కంటే రెండేళ్ల చిన్నవాడిని నాకుతొందరవచ్చిందటయ్యా. "

"చెల్లెలి పెళ్లి గాందే తను చేసుకో నంటున్నాడు.."

"మరి నేనెట్లా చేసు కుంటా ననుకున్నారు..."

"మీ చెల్లెలిని నేను చూడలేదాయె..."

"బంగారం బొమ్మ—"

"బంగారం ఆయినా వెండి అయినా కంసాలి చూసిం తర్వాత గదా వన్నె తేలేది—"

"అయినా మీరెవరు చూడ టానికి... మీ అబ్బాయిని పంపించండి... పిల్లను చూడ టానికి..."

"కట్నం ఏమాత్రంలో వుంది..."

"మీ అబ్బాయి ఖరీదు మార్కెటులో ఎంత అను కుంటున్నారు.."

"మొన్న అయిదు వేలు యిస్తామంటూ వచ్చారు.."

"సిగ్గు లేకుటండీ డబ్బుకు అమ్ముడు పోవటానికి"

"మీకు లేనిది నాకెందుకు "

"అయితే విషయం తేల్చండి.."

"మా అమ్మాయి పెళ్లి ముందు జరగాలి.. అప్పుడు... మాఅబ్బాయి సంగతి..."

"అట్లాగయితే దయ చేయండి..."

"లోపలకా బయటకా .."

"మా చెల్లెలిని పెళ్లి చేసు కోవటానికి యిష్టమయితే లోపలకు లేకపోతే బయటికి "

"మరి కట్నం సంగతి తేల్చారుగారు .."

"నే నున్నానుగా .."

"నిజంగా..?"

"ఆ . ముమ్మాటికీ "

"అయితే రెండు పెళ్లిళ్లూ వకసారే.. కట్నంఅడిగే వాళ్లందరికీ సిగ్గురావాలి యీవివాహాన్ని చూసి "

"అడిగే వాళ్లకేగాదు పుచ్చుకునే వాళ్లకిగూడా

